# సామాజిక ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**విఆర్ పురం-సత్య నిష్ఠ**

పోలవరం జిల్లా విఆర్ పురం మండలం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు గురువారం పెద్ద మట్టపల్లి గ్రామంలో సామాజిక ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గొంది చంద్రయ్య పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు సొసైటీ అధ్యక్షులు గొంది చంద్రయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు ప్రతినెల ఒకటవ తేదీన అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు




నల్లగొండ

సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

02 శుక్రవారం అక్టోబర్ 2026 పేజీలు: 3


## వయోవృద్ధుల సంక్షేమే-ప్రభుత్వ ధ్యేయం

- **జిల్లా కలెక్టర్ తేజస్ పవార్**



**సూర్యాపేట (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో గౌస్):** వయోవృద్ధుల హక్కులు, ఆత్మగౌరవం, ఆరోగ్య భద్రతతో పాటు వారి సంక్షేమానికి జిల్లా యంత్రాంగం, ప్రభుత్వ వ్యవస్థలు ఎల్లప్పుడూ తోడుగా ఉంటాయని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. గురువారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజ నిర్మాణంలో, జిల్లా అభివృద్ధిలో సీనియర్ సిటిజన్ల పాత్ర ఎంతో ప్రాధాన్యమైనదని కొనియాడారు. కుటుంబం అంటే కేవలం రక్తసంబంధీకులే కాకుండా స్నేహ బంధాలు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. చిన్నతనం నుంచి చదువు, ఉద్యోగం, పెళ్లిళ్లు, పిల్లల పెంపకం వంటి బాధ్యతలన్నీ నెరవేర్చిన తర్వాత,విశ్రాంతి సమయంలో మళ్లీ ఎలాంటి మానసిక ఒత్తిళ్లకు గురికాకూడదన్నారు. మీ సంతోషం ఎక్కడ ఉందో గ్రహించి, అక్కడ సమయం గడపాలని. మన ఆలోచనలే మన సంతోషానికి మూలం, సమాజంలోని అందరినీ మన కుటుంబ సభ్యుల్లా భావించినప్పుడే మానసిక విశాలత పెరుగుతుందని పేర్కొన్నారు.

**క్రమబద్ధమైన దినచర్య-శారీరక ఆరోగ్యం**

వయోవృద్ధులు ప్రతిరోజూ ఒక స్పష్టమైన ప్రణాళికతో సమయం గడపాలని సూచించారు. ఉదయాన్నే నడక, వార్తాపత్రికలు, పుస్తకాలు చదవడం, దైవచింతన, స్నేహితులతో సరదాగా మాట్లాడడం వంటి అలవాట్లను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కుటుంబ విషయాలపై కేవలం 10 శాతం మాత్రమే దృష్టి పెట్టి, మిగిలిన 90 శాతం సమయాన్ని మీ సొంత ఆలోచనలు, ఆరోగ్యం, ఆనందం కోసం కేటాయించాలని, మీ జీవిత అనుభవాలను, మంచి మాటలను కొత్త తరానికి పంచాలన్నారు.

**తల్లిదండ్రుల సంరక్షణకు ప్రత్యేక చట్టాలు**

ఉద్యోగులైన పిల్లలు తమ వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకునేందుకు "తెలంగాణ ఎంప్లాయీస్ అకౌంటబిలిటీ అండ్ మ్యాండేటరీ పేరెంటల్ సపోర్ట్ యాక్ట్" అందుబాటులో ఉందని తెలిపారు. బాధిత తల్లిదండ్రులు కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకుంటే, పిల్లల జీతం నుంచి నిర్దేశిత మెయింటెనెన్స్ మొత్తాన్ని కట్ చేసి నేరుగా తల్లిదండ్రుల బ్యాంక్ ఖాతాలో జమ చేసే అధికారం కలెక్టర్‌కు ఉంటుందని స్పష్టం చేశారు. దీనితో పాటు 'పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ యాక్ట్' కూడా అమలులో ఉందని వివరించారు.

**ఉచిత వైద్యం, ప్రత్యేక ఆరోగ్య సేవలు**

జిల్లాలోని ప్రతి బీపీ, షుగర్ బాధితుడి సమాచారం పీహెచ్‌సీల వారీగా ప్రభుత్వం వద్ద నమోదై ఉందని, బాధితులకు క్రమం తప్పకుండా ఉచితంగా మందులు అందిస్తున్నామని తెలిపారు. కంటి, మోకాళ్ల ఆపరేషన్లతో పాటు అవసరమైన చోట ప్రత్యేక హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ సిద్ధంగా ఉందన్నారు. సూర్యాపేటలో రెడ్‌క్రాస్ సౌజన్యంతో నడుస్తున్న డే కేర్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. నేటి తరం ప్రగతి వయోవృద్ధులు వేసిన పునాదులపైనే నిలబడి ఉందన్న కలెక్టర్, సీనియర్ సిటిజన్లకు అవసరమైన రేషన్ కార్డులు, ఇతర స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు పంచాయతీ, మున్సిపల్ యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి. రామారావు, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ బి హరి సింగ్, డిఆర్డిఓ సన్యాసి డిడబ్ల్యు నరసింహా రావు, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ వెంకటేశ్వర్లు సీనియర్ సిటిజన్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో లతీఫ్ సాబ్ ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

**గంధం ఊరేగింపులో పాల్గొన్న బుర్రి శ్రీనివాసరెడ్డి, గుమ్ముల మోహన్ రెడ్డి**





**నల్లగొండ, అక్టోబర్ 1( సత్య నిష్ఠ)**

నల్లగొండ పట్టణంలోని మదీనా మసీదులో గురువారం గంధం ఉత్సవాలను ఘనంగా నిర్వహించి ఉర్సు మహోత్సవాలకు శ్రీకారం చుట్టారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి కలిసి గంధం ఎత్తి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గుమ్మల మోహన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర రోడ్లు--భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉర్సు ఉత్సవాలకు అడ్డంకులు సృష్టించేందుకు కొందరు ప్రయత్నించినప్పటికీ, అధికారుల సమన్వయం, ప్రజల సహకారంతో వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. మూడు రోజులపాటు జరిగే ఉర్సు మహోత్సవాల్లో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్లు ఇబ్రహీం, సమద్, మాజీ కౌన్సిలర్ ఫసాద్ అలీ బాబా, మామిడి కార్తీక్, లింగస్వామి, వజ్జ రమేష్, ఇనందారులు, ముతవల్లీలు సయ్యద్ సమీ ఉల్లా ఖాద్రి, ఉర్సు కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం పెద్దలు, భక్తులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు అన్యాయం

- **ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు**



**నల్లగొండ -అక్టోబర్ 1 (సత్య నిష్ఠ)**

ఎమ్మార్పీఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ మాదిగ ఆదేశానుసారం గురువారం నాడు నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ / ( ఎమ్ .పిఎఫ్) మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ... జెడ్పీటీసీ నుండి సిఎం దాకా ఎదగడానికి మాదిగలే అని చెప్పి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గతంలో జరిగిన ఎంపీ ఎన్నికల్లోనూ మాదిగలకు అన్యాయం చేశారని, జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు సీట్లు రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించడం వల్ల ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలు కేవలం ఓటు వేసే యంత్రాల మాదిరిగా చూస్తున్నారని, ఈ అన్యాయాన్ని ఎమ్మార్పీఎస్/మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ తీవ్రంగా ఖండిస్తుందని తక్షణమే ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి పునరాలోచన చేసి జనాభా దామాషా ప్రకారం ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో రాజకీయ గుణపాఠం తప్పదని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారపాక అంజి మాదిగ,గిరి మాదిగ, యాదయ్య. మాదిగ, విద్యార్థి నాయకులు లు శివ, సురేష్, రంగనాథ్, హేమంత్, కోటేశ్వర రావు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్ చైర్మెన్ షఫీ ఉల్లాను సన్మానించిన అక్కినేని అమల



సూర్యాపేట (సత్యనిష్ట స్టేట్ బ్యూరో గౌస్):నోరులేని మూగజీవాలైన వీధి కుక్కలను కాపాడుతూ వాటికి వైద్య సేవలు అందించడం ఎంతో అభినందనీయమని బ్లూక్రాస్ సంస్థ వ్యవస్థాపక చైర్పర్సన్ అక్కినేని అమల అన్నారు. సోమవారం హైదరా బాద్లోని బ్లూక్రాస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో బ్లూక్రాస్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 194 వీధి కుక్కలను గుర్తించి చికిత్స అందించినట్లు తెలిపారు. ఒక్కో మూగజీవానికి సుమారు రూ. 2,500 విలువైన మందులు అందిస్తూ, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుక్కలకు శస్త్రచికిత్సలు సైతం నిర్వహించి కాపాడటం హర్షణీయమన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందించిన మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ఎండీ షఫీ ఉల్లాను అక్కినేని అమల ప్రత్యేకంగా అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లూక్రాస్ జిల్లా అధ్యక్షులు నరేంద్ర నాయుడు, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, బ్లూక్రాస్ వాలంటీర్ ఖమ్మంపాటి మధు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా గుడిలో పూజలు, అన్నదానం



**కోదాడ - అక్టోబర్ 1 (సత్యనిష్ట)** కోదాడ మండలంలోని నల్ల బండ గూడెం గ్రామంలో షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఉదయం నుండి భక్తులు పూజల్లో పెద్ద సంఖ్య లో పాల్గొనేందుకు బారులు తీరారు. అనంతరం భక్తుల కు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నర్సింహా రావు, అర్చకుడు సాయి శర్మ, భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



**కోదాడ - అక్టోబర్ 1 (సత్యనిష్ట)** కోదాడ నియోజక వర్గ పరిధి లోని నడిగూడెం మండల కేంద్రంలో స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న ఎస్. గీతాంజలి రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల కు ఎంపికైంది. పీవీ శ్రీ లో భాగంగా సూర్యాపేట లో నిర్వహించిన జిల్లాస్థాయి క్విజ్ పోటీలో ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి గీతాంజలి ని గురువారం అభినందించారు. ప్రతిభ ను చాటి రాష్ట్ర స్థాయి కి ఎంపిక కావడం తో అభినందించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. వివిధ సబ్జెక్టుల లో విజ్ఞానాన్ని సంపాదించి నప్పుడే క్విజ్ పోటీల లో రాణించ వచ్చని అన్నారు. గైడ్ టీచర్ ఎం. వసంత ను కూడా అభి నందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జీవో నంబర్ 3కి ప్రత్యామ్నాయ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి

- **ఐటీడీఏ పాఠశాల ఉద్యోగాలను నాన్-ట్రైబల్స్కు దోచిపెడితే చూస్తూ ఊరుకోం:**
- **తక్షణమే ఐటీడీఏ స్పెషల్ డిఎస్సి నిర్వహించాలి**
- **ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను డిమాండ్**



**విఆర్ పురం-సత్యనిష్ట**

పోలవరం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ నిరుద్యోగులను ప్రభుత్వాలు ఇంకా ఎంతకాలం మోసం చేస్తాయని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను నిలదీశారు. జీవో నంబర్ 3కి ప్రత్యామ్నాయంగా చట్టబద్ధమైన ఏజెన్సీ ఉద్యోగ నియామక చట్టాన్ని ఎప్పుడు తీసుకొస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆదివాసీ నిరుద్యోగులు గత నాలుగు రోజులుగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షలకు గురువారం నాడు ఆయన హాజరై సంపూర్ణ మద్దతు ప్రకటించి, మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కుంజా శ్రీను మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు జీవో నెంబర్ 3కి ప్రత్యామ్నాయంగా చట్టం తెస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అధికారంలోకి వచ్చాక ఆదివాసీ సమస్యలను పూర్తిగా గాలికి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళన బాట పట్టిన ఆదివాసీలను అణచివేసేందుకు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, ఉన్నతాధికా రులు చర్చలు, సమీక్షల పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప ప్రత్యామ్నాయ చట్టం ఎప్పుడు తెస్తారనేది స్పష్టం చేయడం లేదని విమర్శించారు. ఆదివాసీల రక్షణ, అభివృద్ధి, సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ఐ టి డి ఏ పరిధిలోని గిరిజన సంక్షేమ పాఠశాలల్లో ఉద్యోగాలను వందకు వంద శాతం స్థానిక ఆదివాసీ అభ్యర్థులతోనే భర్తీ చేయాలని ఆయన పేర్కొన్నారు. అయితే 2025 డీఎస్సీలో రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని 3,000కు పైగా ఉద్యోగాలను నాన్-ట్రైబల్స్కు కట్టబెట్టడం అన్యాయమన్నారు. ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని చెబుతున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఏజెన్సీ ప్రాంత నిరుద్యోగ సమస్యలను పరిష్కరించకుండా డీఎస్సీ ఇస్తే ఆదివాసీలకు ఒరిగేదేమిటని ప్రశ్నించారు. ఐటీడీఏల ఉద్యోగాలను కూడా నాన్-ట్రైబల్స్కు ఇస్తే ఇక ఐటీడీఏ వ్యవస్థ ఉండి ఉపయోగం ఏమిటని నిలదీశారు. ప్రభుత్వాలు మారినా ఆదివాసీలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నా యని, సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లోపు జీవో నంబర్ 3కి ప్రత్యామ్నాయ ప్రత్యేక చట్టాన్ని ప్రకటించకపోతే ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెబుతామని, ఆదివాసీల నిరసన నిప్పులా మారకముందే ప్రభుత్వం కళ్ళు తెరవాలని హెచ్చరించారు. ఆదివాసీ నిరుద్యోగ యువత తమ హక్కుల సాధన కోసం పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు కోటం రాజన్నదొర, సరె వెంకటేశ్వర్లు, ఆదివాసీ నిరుద్యోగ సంఘాల ప్రతినిధులు సిరిమల్లె రెడ్డి, క్రాంతికుమార్, సత్యనారాయణ, ప్రేమ్ శేఖర్, దేవి రెడ్డి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అవినీతి రాజకీయాలకు కేరాఫ్ నువ్వే.. ప్రజలకు అన్నీ తెలుసు...

- **అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారో ప్రజలు మరిచిపోలేదులి**
- **అభివృద్ధి పనులను రాజకీయం చేయడం మానుకోవాలిలి**
- **'జీవో' చూపించి ఘనత కొట్టేయడం కాదు.. పనులు పూర్తి చేసి ప్రజలకు అందించాలి'...**
- **మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్పై కాంగ్రెస్ నేత రావెళ్ల కృష్ణారావు ఘాటు విమర్శలు...**



**కోదాడ-అక్టోబర్ 1 (సత్య నిష్ట):** 100 పడకల ప్రభుత్వాసుపత్రి విషయంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయ ఉనికిని చాటుకునే ప్రయత్నమేనని కాంగ్రెస్ నాయకుడు రావెళ్ల కృష్ణారావు విమర్శించారు. జీవోను చూపిస్తూ మొత్తం ఘనతను తన ఖాతాలో వేసుకోవడం సరికాదని, జీవో జారీ చేయడంతోనే ప్రజలకు వైద్యసేవలు అందుబాటులోకి వచ్చినట్లు కాదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అధికారాన్ని అనుభవించిన మల్లయ్య యాదవ్.. తన హయాంలో ఆసుపత్రి పనులను ఎందుకు పూర్తి చేయలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అభివృద్ధి పనులపై రాజకీయ ఆరోపణలు చేయడం మానుకుని వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యేపై కమీషన్ల ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని, ఆరోపణలకు ఆధారాలుంటే ప్రజల ముందు ఉంచాలని, ఎవరి నుంచి ఎంత మొత్తం తీసుకున్నారో ఆధారాలతో వెల్లడించాలని సవాల్ చేశారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నంగానే భావించాల్సి వస్తుందని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో కోదాడ నియోజకవర్గంలో ఏం జరిగింది, ఏ పనులు పూర్తయ్యాయి, ఏవి అసంపూర్తిగా మిగిలాయి అన్నది ప్రజలకు స్పష్టంగా తెలుసని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన పనులపై ప్రజలకు సమాధానం చెప్పకుండా ఇప్పుడు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై విమర్శలు చేయడం వల్ల వాస్తవాలు మారవని అన్నారు. ప్రభుత్వాసుపత్రి, డయాలసిస్ కేంద్రం వంటి ప్రజా ఆరోగ్య అంశాలను రాజకీయ విమర్శలకు వేదికగా మార్చడం తగదని, ప్రజల ప్రాణాలు, ఆరోగ్యానికి సంబంధించిన సేవల విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కోదాడ అభివృద్ధిపై బహిరంగ చర్చకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని, గత ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులు, పూర్తయిన పనులు, ప్రస్తుతం కొనసాగుతున్న పనులు, వాటి పురోగతిపై వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకు సిద్ధమని తెలిపారు. "జీవోలు, శిలాఫలకాల చుట్టూ తిరిగే రాజకీయాలు కాదు.. పనులు పూర్తిచేసి ప్రజలకు ఫలితాలు అందించే రాజకీయాలు కావాలి. ఎవరి హయాంలో ఏం జరిగిందో కోదాడ ప్రజలకు అన్నీ తెలుసు. గతాన్ని మరిపించేందుకు ఆరోపణలు చేసినంత మాత్రాన వాస్తవాలు కనుమరుగుకావు" అని రావెళ్ల కృష్ణారావు స్పష్టం చేశారు.

## నాలుగో రోజుకు చేరిన ఆర్యవైశ్య సంఘం అన్నదాన కార్యక్రమం

- పిత్ర పక్షాల వేళ పేదల ఆకలి తీర్చడం అభినందనీయం
- సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వెంపాటి వెంకటేశ్వరరావు
- మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి




**కోదాడ - అక్టోబర్ 1 (సత్యనిష్ఠ)** పిత్ర మహాలయ పక్షాల సందర్భంగా కోదాడ పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యం లో స్థానిక రంగా థియేటర్ వద్ద నిర్వ హిస్తున్న 15 రోజుల ఉచిత అన్నదాన కార్యక్రమం గురువారం నాలుగో రోజుకు చేరుకుంది. కాగా ఈ కార్యక్రమాని కి సూర్యాపేట జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు వెంపాటి వెంకటేశ్వరరావు, కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరై అన్న ప్రసాద వితరణ ను ప్రారంభించారు. ఈ రోజు అన్నదాన కార్యక్రమాని కి దాతలు గా స్వామి వెంకటేశ్వర్లు కుమారి, స్వామి శ్రీనివాస్ ఉదయ శ్రీ, స్వామి లక్ష్మీ నారాయణ అనసూయమ్మల జ్ఞాప కార్థం, పొట్టు ముత్తు విద్యా సాగర్ భారతి, పొట్టు ముత్తు వినోద్ ని జ్ఞాపకార్థం, పొట్టు ముత్తు నరేందర్ పద్మ, పొట్టు ముత్తు కోటయ్య, లింగమ్మల మరియు ఇరుకుళ్ళ చెన్న కేశవరావు రూపవతి, ఇరుకుళ్ళ సీతా రామాంజనేయులు, దమ యంతుల జ్ఞాపకార్థం ఆర్థిక సహకారం అందించారు. దాదాపు 200 మంది పేదల కు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడు తూ పిత్ర పక్షాల వేళ పేదల ఆకలి తీర్చడం గొప్ప సేవ అని కొని యాడారు. ఈ కార్యక్రమం లో ఆర్య వైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు పైడిమర్రి నారాయణ రావు, ప్రధాన కార్యదర్శి పందిరి సత్య నారాయణ, కోశాధికారి గాదం శెట్టి శ్రీనివాస రావు, గరినే ఉమా, శ్రీధర్, చల్లా ప్రకాష్, ఇరుకుల్లా చెన్న కేశవ రావు, ఒరుగంటి కిట్టు, కొత్తూరు శ్రీను, శంకర్, సాయి, చీదెళ్ల హను మంత రావు, వెంపటి ప్రసాద్, పైడిమర్రి రామారావు, సాంబ శివ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడే పాత్రికేయుల సమస్యలపై ఆందోళన

- రాష్ట్ర సభ్యులు చలసాని శ్రీనన్న






సూర్యాపేట (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో గౌస్): దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐ జే యు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం చేపట్టే ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు హాజరై జయప్రదం చేయాలని టియు డబ్ల్యు జె, ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాస్‌రావు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో గురువారం టి యు డబ్ల్యు జె ఐజెయు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై గాంధీ జయంతి సందర్భంగా ఎంజి రోడ్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన అనంతరం కొత్త బస్టాండ్ వద్ద వద్ద ధర్నా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. తదుపరి సూర్యాపేట జిల్లా కలెక్టర్కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా ఉంటూ, అక్షరమే ఆయుధంగా జీవనాన్ని కొనసాగిస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వహిస్తున్నా యని ఆరోపించారు. వృత్తిపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, బస్సు పాస్ లో రాయితీలో కూడా కూడా వన్ బై థర్డ్ కాకుండా 50% బస్సు చార్జీలు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటరీ వ్యవస్థలో ఫోర్త్ ఎస్టేట్ వ్యవస్థగా పరిగణించే జర్నలిజం రంగానికి రక్షణ లేకుండా పోయిందని, జర్నలిస్టుల హక్కుల రక్షణకై జర్నలిస్టులపై దాడులు నియంత్రించే విధంగా ప్రత్యేక చట్టం తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్,(టి యు డబ్ల్యు జె ఐజెయు ) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి బత్తుల మల్లికార్జున్, సీనియర్ జర్నలిస్ట్ లు సుంకర బోయిన వెంకటయ్య, కందుకూరి యాదగిరి, శిగ సురేష్, ఏబీఎన్ మల్లేష్, షేక్ రషీద్, గుడిపూడి రామకృష్ణ, కందుల నాగరాజు, ఉయ్యాల నరసయ్య, మాదగోని వేణు, పల్లె మణి బాబు, బిగ్ టీవీ రామకృష్ణ, కొండ్లె కృష్ణయ్య, తండు వెంకన్న, ఏబీఎన్ మల్లేష్, మహా న్యూస్ సురేందర్, దుర్గం బాలు, జహీర్, యో యో టివి శంకర్, వల్దాస్ శంకర్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర ఆగ్రహం



**కోదాడ - అక్టోబర్ 1 (సత్యనిష్ఠ)** అభివృద్ధి, హామీల పై సమాధానం లేదని, కేటీఆర్ ప్రశ్నల కు జవాబు లేదు. వ్యక్తి గత విమర్శలే తప్ప కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడు తూ ఎన్నికలు అయి పోయి దాదాపు మూడేళ్లు, ఇంకా మిగిలి ఉంది. రెండేళ్ల సమయం! సిరిసిల్ల లో 'ప్రజాపాలన సభ'అని బోర్డు. కానీ, తీరా చూస్తే ఆ వేదిక పై ముఖ్యమంత్రి నోట మాటల తీరు మాత్రం దారుణం! ఇది మేము ముందే ఊహించిందే! చేయ బోయే పనుల పై రూప కల్పన లేదు, చేసిన పనులను చెప్పు కోవడానిక, ఎలాంటి ఘనత లూ లేవు ఫిరంగు లు పేలుద్దాం గద్దెలు కూల్చుదాం అనే గత్తర మాటల కు మాత్రం ఏ మాత్రం తక్కువ లేదు! నాడు తెలంగాణ ఉద్యమ కారుల పైనే ఫిరంగు లు ఎక్కు పెట్టిన ఈ బుద్దర్ ఖాన్. నేడు ప్రగల్భాలు పలుకు తుంటే నవ్వాలో, ఏడవా లో కూడా అర్థం కావడం లేదు! అసలు ఇవి మనిషి మాట్లాడ వల్సిన మాటలేనా? విలువ లేని ఒట్టి మాటలు జాతి. జాతి అంటూ ఊదర గొడుతున్నాడు కదా అసలు మానవ జాతిలోనే ఇలాంటి మనస్తత్వం ఉన్న మనుషులు ఉంటారా అని పిస్తోంది. అభివృద్ధి ని గాలి కొదిలేసి, ఇచ్చిన హామీల ను విస్మరించి, రాష్ట్ర అభివృద్ధి ని పూర్తిగా గాలి కొదిలేసరూ, కేవలం ఒక వ్యక్తి ని, ఒక కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని రాజకీయాలు ఎందుకు? వ్యక్తి గత కక్షలతో, కక్ష సాధింపుల తో రాజకీయం చేస్తున్న ఈ దుర్మార్గుడికి. తెలంగాణ ప్రజలు ఖచ్చితంగా తిరగబడి సరైన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి.

## ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రెమిడాల జనార్ధన్ అకాల మరణం

- ఆయన మృతి ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి తీరని లోటు
- నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు





**కోదాడ-అక్టోబర్ 1 (సత్యనిష్ఠ)** చిలుకూ రు మండలం, బేతవోలు గ్రామానికి చెందిన ఉద్యమ నేత, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రెమిడాల జనార్ద న్ గుండెపోటుతో మరణించడం జరిగి ంది. ఆయన భౌతికాయానికి ఎమ్మార్పీ ఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లా డుతూ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు,ఉద్యమ పితామహులు రేమిడాల జనార్ధన్ మరణించడం ఉద్యమానికి తీరని లోటని, గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం బలోపేతానికి తానే స్వయంగా 15సంవత్సరాలు ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా, మండల సీనియర్ నాయకులుగా పని చేసి, మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు అనేక ఉద్యమాల లోను, సభల కు జనాలను తరలించడం లో క్రియాశీలక మైన పాత్ర పోషించారని వారన్నారు. ఆత్మ అభిమానానికి, ఆత్మ గౌరవానికి ప్రతీక గా గ్రామంలో ఒక పెద్ద ఉద్యమ సంస్థగా ఆవిర్భ వించడం లోనూ, పార్టీల కు దీటుగా ఉద్యమాలు చేసిన చరిత్ర తనదని, వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పక్షాన ఉద్యమాలు చేసి పెన్షన్లు ఇప్పించడం లో తన వంతు పాత్ర పోషించారు. వామపక్ష పార్టీల తో కలిసి భూ పోరాటాలు చేసి నిర్బంధాలను కూడా ఎదుర్కొన్నారు. ఆయన మృతి ఉద్యమాలకు తీరని లోటని, వారి కుటుంబాని కి దేవుడు గొప్ప మనో ధైర్యాన్ని ఇవ్వాలని, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు నెమ్మాది మహేష్, రెమిడాల ఆనంద్ రావు, వంగూరి రాంబాబు, వంగూరి రమేష్, నవీన్, సుధాకర్, ప్రభాకర్, నెమ్మది నాగరాజు, రెవిడాల బాబు, రేమిడాల లింగయ్య, నెమ్మది నాగార్జున, వీరయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

- ఫాతిమా పర్యావరణ అభివృద్ధి సంఘం నివేదిక
- అధ్యక్షులు మహమ్మద్ పర్వేజ్

మిర్యాలగూడ-అక్టోబర్ 1 (సత్యనిష్ఠ): ఫాతిమా పర్యావరణ అభివృద్ధి సంఘం నమోదు సంఖ్య: 292/2025 ప్రభుత్వేతర సంస్థ, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా, తెలంగాణ సెల్ నంబర్: 9000009739 । అధ్యక్షులు: మహమ్మద్ పర్వేజ్ హుస్సేన్ తేదీ: 01-10-2026 -- అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక నివేదిక ఫాతిమా పర్యావరణ వాట్సాప్ సమూహం సభ్యులకు, పాత్రికేయ మిత్రులకు, మా శ్రేయోభిలాషులకు, ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ ఈ సమాచారాన్ని తెలియజేస్తున్నాం. విషయం: నేడు వృద్ధుల పట్ల జరుగుతున్న ప్రతి అంశంపై గణాంకాలతో కూడిన సమగ్ర అధ్యయన నివేదిక

నేడు అక్టోబర్ 1, అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం. ఈ సందర్భంగా మా ఫాతిమా పర్యావరణ అభివృద్ధి సంఘం తరఫున మేము అధ్యయనం చేసిన వాస్తవాలను, గణాంకాల తో సహా మీ ముందుంచుతున్నాము.

1. భారతదేశంలో వృద్ధుల జనాభా ఎంత? ఎంత వేగంగా పెరుగుతోంది?

భారత ప్రభుత్వం, ఐక్యరాజ్యసమితి జనాభా నిధి (యూఎన్ఎఫ్‌పీఏ), కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ 2025--26 వార్షిక నివేదిక ప్రకారం...

(మిగిలిన గణాంకాలు యథాతథంగా కొనసాగించండి.)

2. వృద్ధులపై జరుగుతున్న నేరాలు -- జాతీయ నేరాల నమోదు బ్యూరో (ఎన్సీఆర్బీ) 2024 నివేదిక

ఇవి మా అభిప్రాయాలు కావు. జాతీయ నేరాల నమోదు బ్యూరో (ఎన్సీఆర్బీ) 2024



నివేదికలోని అధికారిక గణాంకాలు...

- సైబర్ నేరాలు: ఫోన్‌లో లింకులు పంపి, బ్యాంకు అధికారులమని చెప్పి, సిమ్ మార్పిడి మోసం ద్వారా వృద్ధుల ఖాతాల నుంచి లక్షల రూపాయలు దోచుకుంటున్నారు.

3. అనాథ వృద్ధాశ్రమాల్లో వదిలేయడం, ఇంట్లోనే హింసించడం-హెల్ప్‌ఏజ్ ఇండియా 2024 నివేదిక

హెల్ప్‌ఏజ్ ఇండియా సంస్థ, ది వైర్ వార్తా సంస్థ విశ్లేషణ ప్రకారం...

4. వారు మన కోసం పడ్డ కష్టాలు -- నేడు వారి దుస్థితి

- మనం సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నామంటే దానికి వారి త్యాగమే కారణం.
- ఆరోగ్యంగా: 54% మందికి ఒకటి కంటే ఎక్కువ దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నాయి. కానీ కేవలం 31% మందికి మాత్రమే ఆరోగ్య బీమా ఉంది. దేశంలో 16.5 కోట్ల మంది వృద్ధులకు కేవలం 270 మంది వృద్ధాప్య వైద్య నిపుణులు మాత్రమే ఉన్నారు.

5. చట్టాలు ఉన్నాయి -- అమలు తక్కువ

- తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం--2007 ప్రకారం పిల్లలు తల్లిదండ్రులను పోషించకపోతే జైలు, జరిమానా విధించవచ్చు. ఆస్తి రాయించుకుని వదిలేస్తే ఆ నమోదు రద్దు చేయించుకోవచ్చు.
- పోలీస్ స్టేషన్లలో వృద్ధుల విభాగం లేకపోవడం, కోర్టుల్లో జాప్యం కూడా కారణం.
- వృద్ధుల సహాయ హెల్ప్‌లైన్ (14567) గురించి చాలా మందికి అవగాహన లేదు.

6. మా సంఘం డిమాండ్లు

1. ప్రతి మండలంలో ప్రభుత్వ వృద్ధుల సంరక్షణ కేంద్రం, ఉచిత వృద్ధాప్య వైద్య కేంద్రం, భౌతిక చికిత్స కేంద్రం ఏర్పాటు చేయాలి.
2. 60 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ నెలకు రూ.3,000 గౌరవ పెన్షన్ ఇవ్వాలి.
3. ఒంటరిగా ఉంటున్న వృద్ధుల ఇళ్లను పోలీస్ శాఖ ప్రతి నెలా ధృవీకరణ చేయాలి. వృద్ధుల సహాయ హెల్ప్‌లైన్--14567 గురించి విస్తృత ప్రచారం చేయాలి.
4. తల్లిదండ్రులను వదిలేసిన, ఆస్తి లాక్కున్న పిల్లలపై చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి.
5. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో వృద్ధులకు ప్రత్యేక వరుస, ఉచిత మందులు, ఉచిత పరీక్షలు అందించాలి.

ముగింపు:

వృద్ధులు భారం కాదు... వరం! వారు మన సంస్కృతి, సంప్రదాయాలు, అనుభవాల నిలువెత్తు నిధి. వారిని ప్రేమిద్దాం, గౌరవిద్దాం, వారి చివరి దశలో తోడుగా నిలుద్దాం. ఈరోజు వారు... రేపు మనమే.

**ఇట్లు,**
**మహమ్మద్ పర్వేజ్ హుస్సేన్**
**అధ్యక్షులు**
**ఫాతిమా పర్యావరణ అభివృద్ధి సంఘం**
**నమోదు సంఖ్య: 292/2025 ప్రభుత్వేతర సంస్థ, మిర్యాలగూడ.**

## కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులను పునః పరిశీలించాలి

- బీసీలకు అవకాశం కల్పించాలి
- రాహుల్ గాంధీ కి లేఖ రాసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్



హైదరాబాద్ - అక్టోబర్ 1 (సత్య నిష్ఠ): త్వరలో జరగనున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ఇద్దరినీ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారిని నియమించి బీసీలను మోసం చేసిందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులను పునః పరిశీలించి బీసీలకు అవకాశం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ గారికి లేఖ రాసినట్లు లింగం గౌడ్ తెలిపారు. 60 శాతం పైగా పట్టబద్రులు బీసీలకు చెందిన వారేనని నాలుగు శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి రెండు టికెట్లు ఎలా కేటాయిస్తారని కాంగ్రెస్ పార్టీ పునః పరిశీలన చేసి ప్రకటించిన అభ్యర్థులను మార్చి కాంగ్రెస్ పార్టీలో ఎప్పటి నుంచో పనిచేస్తున్నటువంటి బీసీలకు అవకాశం కల్పించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగు కావడం ఖాయమని తెలియజేస్తున్నాం.

## బెర్లిన్‌లో తెలంగాణ లేజిస్లేచర్ ప్రతినిధులకు ఘన స్వాగతం



నల్గొండ - అక్టోబర్ 1 (సత్య నిష్ఠ)

కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టడీ టూర్‌లో భాగంగా జర్మనీ రాజధాని బెర్లిన్ నగరానికి చేరుకున్న తెలంగాణ లేజిస్లేచర్ ప్రతినిధులకు బెర్లిన్ విమానాశ్రయంలో తెలంగాణ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ కుమార్ గార్లకు తెలంగాణ విద్యార్థులు పుష్పగుచ్చాలు అందజేసి సాదరంగా ఆహ్వానించారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ లేజిస్లేచర్ తరఫున చేపట్టిన స్టడీ టూర్‌లో భాగంగా ప్రతినిధి బృందం నేడు బెర్లిన్ నగరానికి చేరుకుంది. ఈ పర్యటనలో భాగంగా పార్లమెంటరీ వ్యవస్థలు, శాసనసభల పనితీరు, ప్రజాస్వామ్య ప్రక్రియలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం తదితర అంశాలపై అధ్యయనం చేయనున్నారు. అలాగే అక్కడి పార్లమెంటరీ వ్యవస్థలు, ప్రజాప్రతినిధుల విధులు, శాసన ప్రక్రియలకు సంబంధించిన అంశాలను పరిశీలించి పరస్పర అనుభవాలను పంచుకోనున్నారు. బెర్లిన్ విమానాశ్రయంలో తెలంగాణకు చెందిన విద్యార్థులు, ప్రవాస తెలంగాణవాసులు ప్రతినిధి బృందానికి ఆత్మీయ స్వాగతం పలికారు.

# ఆర్టీసీ ఎన్నికల్లో ఐక్య కూటమిని గెలిపించండి

**కూటమికి ఐఎన్టీయూసీ మద్దతు**

**నల్గొండ - అక్టోబర్ 1 (సత్య నిష్ఠ)**

ఉద్యోగ భద్రత ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంపై పూర్తి అవగాహన కలిగిన ఐక్య కూటమి నక్షత్రం బాణం గుర్తులపై ఓటు వేసి గెలిపించాలని ఎస్డబ్ల్యుయుఐఎన్టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై చంద్రయ్య, ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర కోశాధికారి కెవెన్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నల్గొండ ఆర్టీసీ డిపో దగ్గర కూటమికి మద్దతు తెలియ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి కూటమి కృషి చేస్తుందని ప్రభుత్వ ఉద్యోగుల సౌకర్యాలు ఆర్టీసీ కార్మికులు కూడా పొందేలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు 2025 వేతన సవరణ కోసం కృషి చేస్తామని తెలిపారు 2017 21 వేతన సవరణ ఏరియల్ రిటైర్డ్ కార్మికులతో సహా అందరికి చెల్లించేందుకు కూటమి కృషి చేస్తుందని



తెలిపారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ ప్రైవేటీకరణ అడ్డుకోవడం సంస్థ అభివృద్ధి కోసం కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న ఐక్య కూటమి క్లాస్ త్రీ బాణం గుర్తు, క్లాస్ సిక్స్ నక్షత్రం గుర్తులపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్మిక హక్కుల కోసం పోరాటపటిన కలిగిన సంఘాలను గెలుపు కోసం స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టి సి రాష్ట్రవ్యాప్తంగా మద్దతు తెలియజేస్తుందని నల్గొండ ఖమ్మం రీజియన్ లో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నక్షత్రం గుర్తుకు రాష్ట్ర వ్యాప్తంగా బాణం గుర్తు పోటీ చేస్తున్నాయని వాటిని గెలిపించాల్సిన బాధ్యత కార్మిక వర్గం పై ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కార్మిక చట్టాల పునరుద్ధరణ కోసం ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని, మహిళలకు సదుపాయాలు భద్రత ప్రత్యేక సౌకర్యాలు కల్పన కోసం పనిచేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూటమికి మద్దతు తెలియజేస్తుందని విలీన ప్రక్రియ ముందుకు సాగాలంటే ఐక్య కూటమి గెలవాలని అందుకు కార్మిక వర్గం సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యు ఎఫ్ డిపో గౌరవ అధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య రీజియన్ అధ్యక్షులు కందుల నరసింహ సహాయ కార్యదర్శి కే శ్యాంసుందర్ డిపో అధ్యక్షులు ఎం నరసింహయ్య టీఎంయూ (అశ్వద్ధామ వర్గం) రీజియన్ అధ్యక్షుడు దయాఉద్దీన్ డిపో నాయకులు సాయి, బిక్షం,కె సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.